## ఆంధ్ర

మొదటి పేజీ తరువాయి

నిధులు లేక సోమశిల, కండ్లేరు వంటి పూర్తయిన ప్రాజెక్టులలోనూ నీళ్లు నిలువలేక వాననీటిని సముద్రానికి వదిలేస్తున్నారు.

మరి ఈ డబ్బంతా ఏమై పోతున్నది? ఎవరికి అంతు చిక్కని ప్రశ్న ఇది. కేంద్ర కంట్రోలలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇటీవల సమర్పించిన నివేదికలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అత్యంత ఆందోళన ప్రకటించారు. అనుత్పాదక వ్యయం పెరిగిపోవడంతో పాటు, బడ్జెట్ కేటాయింపులకు గడ్డిపోచ విలువ ఇవ్వడం లేదని; ఒక పనికి కేటాయించిన నిధులను వేరే పనులకు తరలించడం అలవాటుగా మారిపోయిందని, ఈ నివేదిక హెచ్చరించింది. కేవలం అప్పులకు వడ్డీ చెల్లింపులే ఏడాదికి 3250 కోట్ల రూపాయలకు పెరిగాయని ధృవపరిచింది ఈ నివేదిక. ఇది మన ప్లాన్ బడ్జెట్ కంటే అధికం.

ప్రపంచ బ్యాంకు సైతం ఇదే హెచ్చరిక చేసింది. తమ నుంచి అప్పు కావాలంటే ఆదాయం పెంచక తప్పదని స్పష్టం చేసారు. వారి నిబంధనల ప్రకారం గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌లో జీతాల బిల్లు 5 శాతానికి మించకూడదు; మెయింటెనెన్స్, నాన్‌శాలరీ ఆపరేషన్ వ్యయం 2.2 శాతం మించకూడదు; ఇవి రెండూ పాటించాలంటే ఉద్యోగుల సంఖ్య బాగా తగ్గించాలి; విశ్వవిద్యాలయాలు, ఆస్పత్రులు, రోడ్ల నిర్వహణ వంటి వాటి వ్యయంలో కోత పెట్టాలి. అందువల్లే చంద్రబాబు ఇప్పుడు తాజాగా ఇంజనీరింగ్ కాలేజీ ఫీజులు, హాస్టల్ ఛార్జీలు వంటివి పెంచబోతున్నారు.

ఇట్లా పెంచుకొంటూ పోతే ప్రజలు బ్రతకడం ఎట్లా? ప్రజల నికర ఆదాయం, సగటు జీవన ప్రమాణం, తలసరి రాబడి పెరిగితే - ధరలు పెంపకం భరించవచ్చు. కానీ అవి పెరగాలంటే ఉత్పత్తి పెరగాలి; ఉద్యోగావకాశాలు పెరగాలి; అవి పెరగాలంటే పరిశ్రమలు స్థాపించాలి, వ్యవసాయం చేసే భూమి విస్తీర్ణం పెరగాలి; అందుకు ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టాలి, కరెంట్, రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలి. ఇవేవీ జరగడం లేదు కాని, ధరలు మాత్రం పెరుగుతున్నాయి. ఆదాయం పెరగకుండా, ఖర్చు పెరిగితే ప్రజల జీవన ప్రమాణం క్షీణిస్తుంది; అది తగ్గినప్పుడు కొనుగోలు శక్తి పడిపోతుంది; దానితో ఉత్పత్తులకు గిరాకీ వుండదు; గిరాకీ లేకుంటే పరిశ్రమలు మూతపడతాయి; దానితో ఉపాధిలేక ప్రజలు మరింత పేదవారౌతారు.

ఇదొక ఆర్థిక విషవలయం. ప్రపంచ బ్యాంకు అప్పులకోసం మోజుపడిన ప్రతి దేశంలోనూ జరిగింది ఇదే. కొరియా, థాయిలాండ్, ఇండోనేషియా వంటి ఆసియా దేశాలు దివాలా తీసింది ఈ తీరులోనే. ఇప్పుడు అటువంటి సుడిగుండంలోకి మనల్ని నెట్టబోతున్నాడు చంద్రబాబు; అందుకు కరెంట్ బిల్లుల పెంపు నాందీ ప్రస్తావన. *



నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన అన్నమయ్య జయంత్యోత్సవ వేదికపై బిబి నరసింహం, దుగ్గిశెట్టి వెంకటరమణయ్య, కొండా బలరామిరెడ్డి, సుధాకర్ రాజు, వివేకానందరెడ్డి, వాకాటి పెంచలరెడ్డి, మద్దాళి మల్లికార్జునరావు.

## విద్యుత్ ఉచ్చు

మొదటి పేజీ తరువాయి

పోతుందన్నది చంద్రబాబు ఆలోచన. కాంగ్రెస్ ఆందోళనకు ఆయన కనిపెట్టిన విరుగుడు మంత్రం నదే.

అయితే జనం అంత వెర్రివాజమ్మలని ముఖ్యమంత్రి భావించడం విచిత్రం. నెలబిల్లుకు, రెండు నెలల బిల్లుకు తేడా తెలుసుకోలేని అమాయకత్వం జనంలో వున్నా - జేబులోనుంచి తరిగిపోయే డబ్బు ఎంతో లెక్క పెట్టుకోలేని వెర్రివాళ్లు కాదు కదా?

మొత్తం మీద కరెంట్ బిల్లుల సమస్య తెలుగుదేశం పార్టీపట్ల, ప్రభుత్వం పట్ల జనంలో విరక్తికి, విసుగుకు దారితీసింది. ఇంత కాలం ఆయన పెంచుకొంటూ వచ్చిన ఇమేజీను, పలుకుబడిని ఒక్క దెబ్బతో తీసిపారేసింది. ప్రజలలో చంద్రబు గారడీలు ఫలిస్తాయన్న భయంతో ఆయన పట్ల భయభక్తులు ప్రదర్శించే ఎమ్మెల్యేలు ఇప్పుడు ధైర్యం తెచ్చుకొంటున్నారు. విద్యుత్ బిల్లులు - బోర్డును ఆర్థిక ఉచ్చు నుంచి తప్పించినా, చంద్రబాబు మెడకు రాజకీయ ఉచ్చు బిగిసేట్లు చేస్తున్నాయి. *




**DENTAL CLINIC FOR SALE**
As a unit or item wise. Fully equipped with generator. Good running condition. Contact
Ph: 08689-62239

**జమీన్‌రైతు**

**ప్రకటన కర్తలకు మనవి**

జమీన్‌రైతు ప్రతి శుక్రవారం వెలువడు తుంది. కరెంటు సక్రమంగా వుండడం లేదు. మీరు జమీన్‌రైతు మీద అభిమానంతో ఇచ్చు ప్రకటనలు ఆఖరు నిమిషంలో ఇస్తే పత్రికలో వేయడం ఇబ్బంది కరం. దయచేసి బేస్తవారం ఉదయం లోపల ప్రకటనలు పంపి సంహకరించమని ప్రార్థిస్తున్నాము.

... మేనేజర్

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press Ph: 091-861-327354, Offset Printing at Zamin Ryot Press, Nellore